W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

8-8-2025



02

ఘనంగా ముత్యాలమ్మ

## బోనాల జాతర

### 21 రకాలతో మహాభిషేకం

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని బీసీ కాలనీలో గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో వైభవంగా ముత్యాలమ్మ పండుగ జరిగింది. భక్తులందరూ జలబిందేలతో ముత్యాలమ్మ అమ్మవారికి జలాభిషేకంతో పాటు పాలు, పెరుగు, నెయ్యి,తేనే, కొబ్బరి, చెక్కర లాంటి 21 రకాల ఐటేమ్స్ తో ప్రత్యేకంగా అభిషేకం చేశారు.

## హ్యాపీ రాఖీ



వివరాలు మెయిన్‌లో

మన జీవనంలో కొన్ని సంబరాలు కేవలం ఉత్సవాలకే పరిమితం కావు... అవి మన ఆత్మీయ బంధాలను పరిపుష్టిగా పరచే పుణ్య పర్వాలు. అటువంటి పవిత్రమైనది “రక్షాబంధన్”. ఇది కేవలం రాఖీ కట్టే పండుగ కాదు, ఒక చెల్లెలు తన తమ్ముడికి జీవితకాల బంధనాన్ని కలిగించే మానసిక ప్రమాణం, ప్రేమ మరియు భద్రతకు ప్రతీక.



## ఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసిన ఖమ్మం నేతలు

ఢిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితో పాటు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారా యణ, హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ కూడా ఖర్గే ని కలిసి ముఖ్య విషయాలపై చర్చించారు.



02

# పోరాట యోధుడు అయోధ్యకు వీడ్కోలు

## జనసంద్రమైన రామానుజవరం

- కదిలిన పల్లెలు, బరువువెక్కిన గుండెలు
- నివాళ్లర్పించిన సిపిఐ నేతలు
- కంటతడిపెట్టిన చాడా, కూనంనేని, సాబీర్ పాషా
- చిత్రపటానికి పాలాభిషేకం
- వేలాదిమందితో అంతిమయాత్ర

భద్రాద్రి కొత్తగూడెం, మణుగూరు, మహా

కమ్యూనిస్టు పోరాట యోధుడు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అంతిమ వీడ్కోలు గురువారం అశ్రునయాల నడుమ సాగింది. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషాలు అయోధ్య భౌతిక కాయంపై ఎర్రజెండాను కప్పి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు.



03

## వనవాసి విద్యాలయంలో విష జ్వరాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని వనవాసి విద్యాలయం విద్యార్థుల్లో ఒక్కసారిగా విష జ్వరాల భయం అలముకుంది. పాఠశాల వ్యవస్థపై, పౌష్టికాహార నాణ్యతపై, హాస్టల్ నిర్వహణపై ఆందోళన వ్యక్తమవుతోంది. ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాలయంలో ఒకేసారి 12 మంది విద్యార్థులకు జ్వరం రావడం, వారిని తక్షణమే ఆసుపత్రికి తరలించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది.

## మంత్రాలు చేశాడని అనుమానంతో వ్యక్తి హత్య

02



కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలోని భూసరాయి గ్రామంలో మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో గ్రామస్థులు ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఘటన కలకలం రేపుతోంది. మాదకం బీడ అలియాస్ రాజు (35) అనే వ్యక్తిని కొందరు స్థానికులు గురువారం కొట్టి చంపారు. రాజు గుత్తికోయ తెగకు చెందినవాడిగా గుర్తించారు.

# పోరాట యోధుడు అయోధ్యకు వీడ్కోలు





**భద్రాద్రి కొత్తగూడెం/మణుగూరు, ఆగస్ట్ 07 (మహా):** కమ్యూనిస్టు పోరాట యోధుడు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అంతిమ వీడ్కోలు గురువారం అశ్రునయాల నడుమ సాగింది. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషాలు అయోధ్య భౌతికకాయంపై ఎర్రజెండాను కప్పి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. సూర్యపేటలో బుధవారం వేకువ జామున ప్రమాదానికి గురై తుదిశ్వాస విడిచిన ఆయనను ముందుగా ఖమ్మం జిల్లా సిపిఐ కార్యాలయానికి, ఆతర్వాత కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యాలయానికి, అటు నుండి నేరుగా మణుగూరు సిపిఐ కార్యాలయానికి తరలించిన విషయం విధితమే. ఆయన మృత దేహాన్ని సందర్శనార్థం ఉంచి అక్కడ్నుంచి రాత్రి 10 గం.లకు అయోధ్య స్వగ్రామమైన రామానుజవరంకు చేర్చారు. గురువారం అశ్రునయాల నుడమ బరువెక్కిన గుండెలు, కన్నీటిధారలతో అంత్యక్రియలు జరిగాయి. అయోధ్య స్వగ్రామమైన రామానుజవరం జనసంద్రమైంది. తన అభిమాన నాయకున్ని చివరి చూపు చూసేందుకు వేలాదిగా జనం తరలివచ్చారు. ఆయోధ్య మృతదేహంపై ఎర్రజెండా, పూల మాలలు వేసి ప్రియనేతకు కన్నీటి నివాళ్లు అర్పించారు. రాష్ట్రంతోపాటు జిల్లా నలు మూలల నుండే కాకుండా ఆయనకు సుపరిచితులు సైతం అయోధ్యను కడసారి చూసేందుకు బారులుతీరారు. అయనతో పాటు ఇంతకాలం కమ్యూనిస్టు ఉద్యమంలో కొనసాగిన వారు, సమకాలీకులు జోహార్ అయ్యో అంటూ నినాదాలు చేస్తూ కన్నీటి పర్యంత మయ్యారు. ప్రధానంగా పినపాక నియోజవర్గవ్యాప్తంగా పల్లెలు అయోధ్య వద్దకు కదిలాయి. తాము ఇప్పుడు ఆయా గ్రామాల్లో ఉంటున్నామంటే సిపిఐ పోరాటాల ఫలితమే అని గుర్తు చేసుకుంటూ పార్థీవ దేహాన్ని చూసి బోరున విలపించారు. సిపిఐ నేత అయోధ్యకు సిపిఐ జాతీయకార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఆంధ్రప్రదేష్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునీర్ తో పాటు భద్రాచలం ఎంఎల్ఏ డా. తెల్లం వెంకట్రావు, పినపాక మాజీ ఎంఎల్ఎస్ఐ రేగా కాంతారావు, సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, సిపిఐ అనుబంధ మహిళా సంఘం, ఏఐటియూసి అనుబంధ సంఘాలైన హామాలీ, బొగ్గుముఠా సంఘం, సింగరేణి లారీ యూనియన్ నాయకులు, గిరిజన సంఘాలతో పాటు పలువురు ఘన నివాళ్లర్పించారు. నేతలతో పాటు పలువురు కంటతడిపెట్టారు. ప్రధానంగా సిపిఐ నేతలు చాడా వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాషాలు వారితో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకుంటూ ఒక్క సారిగా భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. అదే విధంగా ఆయనతో గతంలో కలిసి పనిచేసి వివిధ పార్టీల్లో ఉన్న నాయకులు సైతం అయోధ్యతో ఉన్న సంత్సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఏదైనా ప్రజా సమస్యపై పోరాటాన్ని మొదలుపెడితే ఆ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు వదిలి పెట్టేవారు కాదని, ఆ సమస్య కోసం ఎందాకైన తెగించి పోరాటం చేసేవారని, ఆయన లేని లోటు ఎవ్వరూ తీర్చలేరని, కమ్యూనిస్టు పార్టీ మంచి పోరాట యోధున్ని, ఉధ్యమ కెరటాన్ని కోల్పోయిందన్నారు. సిపిఐ నేత బొల్లోజు అయోధ్య అంతిమ యాత్ర వేలాది మందితో సాగింది. సుమారు నాలుగు కిలోమీటర్ల దారిపోవడునా జనం కన్నీటి నిరాజనాలు అర్పించారు. ఈ సందర్భంగా అంతిమయాత్రలో అయోధ్య చిత్రపటానికి యువత పాలాభిషేకం చేశారు. డప్పు వాయిధ్యాలు, ఎర్రజెండాలు, విప్లవగీతాలు, జన జోహార్లతో అంతిమయాత్ర రహదారి మార్మోగింది. ఏటూరునాగారం-మణుగూరు ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సుమారు 40 ఏళ్లపాటు అనేక నిర్భంధాలను ఎదుర్కొని, అనేక ఆటుపోట్ల నడుమ ఈ ప్రాంతంలో బలమైన ఉధ్యమాని నిర్మించిన సిపిఐ నిబంధత గల నేత బొల్లోజు అయోధ్య లేడని నిజాన్ని ఇక్కడి జనం నమ్మలేకుండా ఉన్నారు. మొన్నరాత్రే ఆయనతో చాలా విషయాలు చర్చించామంటూ కొందరు, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విధివిధాలకు కట్టుబడి పనిచేయాలంటూ దిశా నిర్దేశం చేశారని సహచరులు చెప్పుకుంటూ కంటపడిపెట్టారు. గతంలో పలుమార్లు ప్రమాదానికి గురై మృత్యుజయుడైన అయోధ్య సూర్యాపేట ప్రధాన రహదారిపై చోటు చేసుకున్న ప్రమాదంలో విగత జీవిగా మారారు. అయోధ్య మరణ ఈ ప్రాంత ఉధ్యమానికి తీరనిలోటని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, అదే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అంటూ నేతలు పిలుపునిచ్చారు.



# మంత్రాలు చేశాడని అనుమానంతో వ్యక్తి హత్య

**కొత్తగూడెం, మహా:** కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలోని భూసరాయి గ్రామంలో మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో గ్రామస్థులు ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఘటన కలకలం రేపుతోంది. మాదకం బీడ అలియాస్ రాజు (35) అనే వ్యక్తిని కొందరు స్థానికులు గురువారం  కొట్టి చంపారు. రాజు గుత్తికోయ తెగకు చెందినవాడిగా గుర్తించారు. స్థానిక సమాచారం ప్రకారం, ఒక మహిళ ఆకస్మికంగా మరణించిన నేపథ్యంలో, ఆమె మరణానికి రాజు చేసిన మంత్రాలే కారణమని గ్రామస్తులు భావించారు. దీనిపై ఆగ్రహించిన కొందరు గ్రామస్థులు రాజుపై దాడి చేసి అతడిని అక్కడికక్కడే హతమార్చారు. ఈ సంఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ హత్యలో పాల్గొన్న వారిని గుర్తించి, అరెస్టు చేయడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటన సామాజిక మూఢనమ్మకాల ప్రభావాన్ని తేటతెల్లం చేస్తోంది. ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ కేసులో పూర్తి న్యాయం జరగేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాల జాతర



**కూసుమంచి, ఆగస్టు 7, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని బీసీ కాలనీలో గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో వైభవంగా ముత్యాలమ్మ పండుగ జరిగింది. భక్తులందరూ జలబిందేలతో ముత్యాలమ్మ అమ్మవారికి జలాభిషేకంతో పాటు పాలు, పెరుగు, నెయ్యి,తేనే, కొబ్బరి, చెక్కర లాంటి 21 రకాల ఐటేమ్స్ తో ప్రత్యేకంగా అభిషేకం చేశారు. అనంతరం బోనాలతో గ్రామంలో ప్రదర్శనగా ముత్యాలమ్మ దేవాలయంకు చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించారు. పెంద్ర అంజయ్య, ఎల్లమ్మ దంపతులు పట్టువస్త్రాలను అమ్మవారికి అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలందర్ని ముత్యాలమ్మ అమ్మవారు చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ ముత్యాలమ్మ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పెంద్ర ప్రసాద్, ఎర్రయ్య, వెంకన్న, వీరబాబు, హారీష్, రమేష్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, నరేష్, చంటీ, రిక్కి, తరుణ్, గురువులు తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధక్షేత్రం ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**నేలకొండపల్లి, ఆగస్టు 7 మహా :** ఖమ్మం జిల్లా ను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మండల కేంద్రంలోని బౌద్ధక్షేత్రం ను గురువారం సందర్శించారు. బౌద్ధక్షేత్రం ఆవరణం అంతా కలియతిరిగారు. అక్కడ నిర్మాణంలో ఉన్న విశ్రాంతి భవనం ను పరిశీలించారు. చేపట్టనున్న పనుల విషయం పై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. బౌద్ధక్షేత్రం అభివృద్ధి కి తీసుకోవాల్సిన చర్యలను సంబంధిత అధికారులతో చర్చించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు  అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు . అన్నారు. ఇప్పటికే రేఊ.2.5 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. పర్యాటకుల బస కు విడిది కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు. మ్యూజియం, బౌద్ధ మెడిటేషన్ 'హాల్, బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు, మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు. మౌళిక వసతులు కల్పన చేయాలన్నారు. రెస్టారెంట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్క్, బాలసముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలన్నారు. బౌద్ధ స్థూపానికి బాలసముద్రం చెరువును అనుసంధానం చేసి, అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చున్నారు. ప్రతి కట్టడం బౌద్ధ శైలిని పోలి ఉండేలా చూడాలన్నారు. బౌద్ధ స్థూపం వద్ద ఉన్న స్థలం లో గ్రీనరీ తో పాటు, ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలని అన్నారు. నిర్వహాణ, పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు.

FOLLOW: @ANNTELUGU
1-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# వనవాసి విద్యాలయంలో విష జ్వరాలు

## 12 మంది ఆదివాసీ విద్యార్థుల అస్వస్థత

**భద్రాచలం , మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని వనవాసి విద్యాలయం విద్యార్థుల్లో ఒక్కసారిగా విష జ్వరాల భయం అలముకుంది. పాఠశాల వ్యవస్థపై, పౌష్టికాహార నాణ్యతపై, హాస్టల్ నిర్వహణపై ఆందోళన వ్యక్తమవుతోంది. ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాలయంలో ఒకేసారి 12 మంది విద్యార్థులకు జ్వరం రావడం, వారిని తక్షణమే ఆసుపత్రికి తరలించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది బాధ్యతారాహిత్యం వంటి అంశాలు ఈ ఘటనతో మరోసారి వెలుగులోకి వచ్చాయి. గురువారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని వనవాసి విద్యాలయం విద్యార్థుల్లో ఒక్కసారిగా 12 మంది అస్వస్థతకు గురయ్యారు. తలనొప్పి, జ్వరం, ఒళ్లు నొప్పి వంటి లక్షణాలతో బాధపడుతూ తల్లడిల్లిపోతున్న ఈ విద్యార్థులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ విద్యాలయంలో మొత్తం 29 మంది విద్యార్థులు ఉంటుండగా, వారిలో సగానికి పైగా అనారోగ్యానికి గురవడం తీవ్ర ఆందోళనకు కారణమైంది. రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నప్పటికీ వార్డెన్ వారిని ఆసుపత్రికి తీసుకెళ్లకుండా స్వయం వైద్యం చేయించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. “బాలల శ్రేయస్సు కోసం



నడుస్తున్న ట్రస్ట్ ఆధ్వర్య సంస్థలోనే ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం అనవసరం. అసలు పిల్లలకు సరైన పౌష్టికాహారం అందుతోందా? తినే నీరు పరిశుభ్రంగా ఉందా? చుట్టుపక్కల శుభ్రత ఉందా? అనే అనేక ప్రశ్నలు ఇప్పుడు ఎదురవుతున్నాయి,” అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమికంగా వైద్యుల అభిప్రాయం ప్రకారం, ఈ జ్వరాలు వైరల్ ఇన్ఫెక్షన్ మూలంగా వచ్చినట్లు తెలుస్తోంది. అయితే, కొందరు ఆరోగ్య కార్యకర్తలు కలుషిత నీరు తాగడం, శౌచాలయాల నిర్వహణలో అనాగరికత, హాస్టల్ పరిసరాల్లో శుభ్రత లోపించడం వంటివే ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురయ్యాక కూడా వార్డెన్ పట్టించుకోలేదనే ఆరోపణలు వచ్చాయి. విద్యార్థులకు సరైన పౌష్టికాహారం, మంచి నీరు, హాస్టల్ పరిసరాల పరిశుభ్రత వంటి అంశాల్లో పూర్తిగా నిర్లక్ష్యం కొనసాగుతోందని పలువురు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. “పిల్లలకు ఏదైనా జరిగిపోయినట్లయితే ఎవరు బాధ్యత వహించాలి?” అని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు వెంటనే స్పందించి, హాస్టల్ నిర్వహణను సమీక్షించి, సిబ్బంది నిర్లక్ష్యం ఉన్నట్లయితే తగిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో తేలికపాటుగా వ్యవహరించకూడదు. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థుల సంక్షేమ సంఘాలు ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నాలు మొదలుపెట్టాయి.

## పొంగిపొర్లుతున్న బుగ్గ వాగు



**కామేపల్లి ఆగస్టు, 7 - మహా:** మండల పరిధిలోని కొత్త లింగాల డోర్నకల్ ప్రధాన రహదారి పొన్నేకల్ వద్ద బుగ్గ వాగు బిడ్జిపై వరద నీరు పొంగి ప్రవహిస్తుంది, ఇరువైపుల గ్రామాల ప్రజల రాకపోకలు గురువారం ఉదయం నుంచి నిలిచిపోయాయి,గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు బుగ్గ వాగు ఉధృ తంగా ప్రవహించడంతో కొత్త లింగాల డోర్నకల్ ప్రధాన రహదారి రాకపోకలు నిలిచిపో యాయి, నాలుగు అడుగుల ఎత్తున బిడ్జిపై నుండి నీరు ప్రవహించడంతో , రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది తో పాటు ఇతరశాఖల సిబ్బందిని వాగువద్ద రక్షణను ఏర్పాటుచేసారు,మండలంలోని మిగితా గ్రామాలకు చెందిన ప్రజలు కొత్త లింగాల గ్రామం మీదగా వెళ్లకుండా కారేపల్లి మీదుగా డోర్నకల్ చేరేలా ప్రయాణికులనీ మళ్ళింపచేశారు, ప్రజలు అధికార యాత్రంగానికి సహకరించాలని, రాత్రివేళల్లో ప్రయాణం చేయకుండా ఉండాలని కామేపల్లి తహసీల్దార్ సుధాకర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీందర్,ఎస్ఐ సాయికుమార్ వాగు దగ్గరకు వెళ్లి పరిస్థితిని సమీక్షించి సూచనలు తెలిపారు.

## యాజమాన్య పద్ధతులు పాటించాలి



**కామేపల్లి ఆగస్టు -7 మహా:** గ్రామాల్లో పశువుల పెంపక రైతులు, యజమాన్య పద్ధతులపై సరియైన అవగాహన పాటించి సీజన్ వ్యాధులకు దూరంగా ఉండేలా చూడాలి అని స్థానిక పశు వైద్యాధికారి నాగులు అన్నారు, గురువారం మండల పరిధిలోని టేకులతండా గ్రామం లో పశువైద్య శిబిరం నిర్వహించా రు, ఈ సందర్భం అయన పశువుల పెంపక రైతులకు సూచనలు ఇచ్చారు,వర్షాకాలంలో పశువులు అనారోగ్యానికి గురికాకుండా తగుజాగ్రత్తలు పాటించాలన్నారు, పశువుల కొట్టం లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పచ్చి గడ్డి మేపు క్రమం లో పలు జాగ్రత్తలు పాటించాలి అన్నారు, పెంచిన పశు గ్రాసం అందించాలని సూచించారు, గడ్డి విత్తనాలు సబ్సిడీ తోఅందుబాటులో ఉన్నాయని తెలిపారు, ఈ కార్యక్రమం లో సిబ్బంది శిరీష వంశీ, ధర్మ పాల్గున్నారు.

## ప్లాంటేషన్ యుద్ధ ప్రాతిపదిక చేపట్టాలి



**నేలకొండపల్లి, ఆగస్టు 7 మహా:** అవెన్యూ ప్లాంటేషన్ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల కేంద్రం మేజర్ పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మేజర్ పంచాయతీలో దాదాపు కిలోమీటరు వరకు ఇరువైపులా 500 మొక్కలు నాటే విధంగా కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతీ పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతీ పంచాయతీ పచ్చటి తోరణాలు మాదిరిగానే రహదారికి ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు సంరక్షణ బాధ్యత గా తీసుకోవాలని అన్నారు. ప్రతీ మొక్క కు –లెక్క ఖచ్చితంగా ఉండాలని సూచించారు.

## అంతర్జాతీయ సంస్థలు జోక్యం చేసుకోవాలి

**ఖమ్మం సిటీ, మహా:** పాలస్తీనా ఇజ్రాయిల్ సమస్యపై అంతర్జాతీయ సంస్థలు జోక్యం చేసుకోవాలని అంతర్జాతీయ శాంతి సంఘీభావ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా కేంద్రంలో జరిగిన పాలస్తీనా సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న పలువురు నేతలు ప్రసంగిస్తూ పాలస్తీనా లొ వెంటనే శాంతిని నెలకొల్పాలని పలువురు నేతలు ప్రసంగిస్తూ కోరారు .గత ఆరు దశాబ్దాలుగా పాలస్తీనా ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాలను ఇజ్రాయిల్ పాలకులు అణిచివేస్తున్నారని విమర్శించారు. పాలస్తీనాకు స్వాతంత్రాన్ని ప్రకటించాలని కోరారు. ప్రపంచంలో వివిధ దేశాలలో వలసలు ఏర్పాటు చేసుకున్న బ్రిటిష్ వారు ప్రతి చోట విభజించి పాలించే విధానాన్ని అవలంబించి ఇజ్రాయిల్ లో కూడా ద్వంద విధానాన్ని అవలంబించి ఇజ్రాయిల్ కి స్వతంత్రం ప్రకటించి పాలస్తీనా ప్రజల స్వతంత్ర దేశం డిమాండ్ ను విస్మరించారని పాలస్తీనా ప్రజలు ఇజ్రాయిల్ పాలకుల సైనికుల అకృత్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## కూనవరం రైల్వే అభివృద్ధిపై కేంద్ర మంత్రికి వినతి

**మణుగూరు, మహా:** పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు , ఎంపీ పోరిక బలరాం నాయక్ కలిసి కేంద్ర రైల్వే సహాయ మంత్రి , ఆహార ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల సహాయ మంత్రి రవనీత్ సింగ్ బిట్టు ని న్యూఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా వారు కూనవరం రైల్వే స్టేషన్ నూతనంగా నిర్మించాలని, ఇప్పటికే ఉన్న స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని, కొత్తగూడెం నుండి అదనపు రైల్వే లైన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, గతంలో మాదిరిగానే మణుగూరు నుండి నడిచే నాలుగు రైలు సర్వీసులను పునరుద్ధరించాలని కూడా వినతి పత్రంలో కోరారు.



## కూనవరం రైల్వే అభివృద్ధిపై కేంద్ర మంత్రికి వినతి

**మణుగూరు, మహా:** పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు , ఎంపీ పోరిక బలరాం నాయక్ కలిసి కేంద్ర రైల్వే సహాయ మంత్రి , ఆహార ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల సహాయ మంత్రి రవనీత్ సింగ్ బిట్టు ని న్యూఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా వారు కూనవరం రైల్వే స్టేషన్ నూతనంగా నిర్మించాలని, ఇప్పటికే ఉన్న స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని, కొత్తగూడెం నుండి అదనపు రైల్వే లైన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, గతంలో మాదిరిగానే మణుగూరు నుండి నడిచే నాలుగు రైలు సర్వీసులను పునరుద్ధరించాలని కూడా వినతి పత్రంలో కోరారు.



# ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేదెలా

**తల్లాడ, ఆగస్టు 7 ( మహా):** విద్యుత్ వైర్లు ఇంటిపైన వేలాడుతుండటంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు బాధిత కుటుంబ సభ్యులు వెనకాడుతున్న ఘటన తల్లాడ మండలంలో నెలకొంది. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన సంఘసాని శిరీష కు ఇందిరమ్మ ఇల్లు మంజూరయింది. ఈ నేపథ్యంలో తమకున్న సొంత భూమిలో ఇంటిని నిర్మించుకునేందుకు సిద్ధమయ్యారు. ఇంటి నిర్మాణంలో భాగంగా పిల్లర్లకు సంబంధించిన ఇనుప కడ్డీ సువ్వలు నిలబెట్టి బేస్ మట్టం వరకు పూర్తి చేశారు. దీంతో పిల్లర్లకు సంబంధించిన ఇనుప కడ్డీ సువ్వలు పైన విద్యుత్ వైర్లు ఉండటంతో వాటికి అంటుకునే ప్రమాదం నెలకొంది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు ఆ ఇంటిని నిర్మించుకునేందుకు వెనకాడుతున్నారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు విద్యుత్ వైర్లను జరపాలని వేడుకుంటున్నారు. గతంలో మా కుమారుడు



విద్యుత్ ఘాతంతోనే మృతి చెందాడని బాధిత కుటుంబ సభ్యులు సంఘసాని మల్లిక తెలిపారు. వేరే గ్రామంలో విద్యుత్ పనులు చేస్తుండగా అకస్మాత్తుగా తన కుమారుడు విద్యుత్ షాక్ తో మృతి చెందాడని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, ఆ ఇల్లు నిర్మించుకుందామని పనులు చేస్తుంటే విద్యుత్ వైర్లు అడ్డువస్తున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ వైర్లు ఉండటం వల్ల ఇంటి నిర్మాణ పనులను నిలుపుదల చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు దృష్టి సారించి విద్యుత్ వైర్లను తమ ఇంటి పైనుండి జరపాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. విద్యుత్ అధికారులకు ఈ విషయాన్ని తెలియజేశామని పేర్కొన్నారు. విద్యుత్ వైర్లు జరిపే స్థోమత తమ వద్ద లేదని, జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి విద్యుత్ వైర్లను జరపాలని వారు ముక్తకంఠంతో కోరుకున్నారు.

## డంపింగ్ యార్డ్ ప్లాంటేషన్ పరిశీలించిన ఆర్టికల్చర్ ఆఫీసర్



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని డంపింగ్ యార్డ్‌లో ఏర్పాటైన ప్లాంటేషన్ ప్రాంతాన్ని గురువారం ఆర్టికల్చర్ ఆఫీసర్ సందర్శించారు. మొక్కల పెరుగుదల, వాటి సంరక్షణ, నీటి సరఫరా తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ హితానికి అనుగుణంగా మొక్కలను కాపాడటం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణలో భాగస్వాములవ్వాలని సూచించారు. ప్లాంటేషన్ ప్రాంతాల్లో నాణ్యమైన నిర్వహణ ఉంటేనే హరిత వాతావరణం సిద్ధమవుతుందని పేర్కొన్నారు. అవసరమైన మరిన్ని చర్యలపై సూచనలు ఇచ్చారు.

## 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి



**ఖమ్మం, మహా:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నేతన్నలు,చేనేత కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే దేశానికి "రోల్ మోడల్","రేర్ మోడల్ "అని గొప్పగా ప్రకటించుకున్నదే తప్ప,శాస్త్రీయ పద్ధతులు పాటించలేదని ఎంపీ రవిచంద్ర అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014లో ఒకే ఒక్క రోజులో శాస్త్రీయంగా,నిబద్ధతతో, చిత్తశుద్ధితో సర్వే జరిపించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం జరిపించిన సర్వే తప్పులతడకగా ఉందని బీసీలు లెక్కలతో సహా వివరించి ఉద్యమించడం జరిగిందన్నారు.బీసీల జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 24లక్షలు తక్కువ చేసి చూపిందని,52%గా ఉన్న జనాభాను 46 శాతమే అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసిందని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఢిల్లీ తెలంగాణ భవన్ లో గురువారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,విప్ దీవకొండ దామోదర్ రావు, మాజీ ఎంపీ మాలోతు కవితలతో కలిసి విలేకరులతో మాట్లాడారు.

## అంగన్ వాడి విద్యార్థులకు రేగళ్ల శ్రీనివాసరావు కూల్ వాటర్ క్యాన్ అందజేత

**తల్లాడ, ఆగస్టు 7, (మహా):** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన అంగన్ వాడి కేంద్రంలో చిన్నారులకు గురువారం కూల్ వాటర్ క్యాన్ వితరణగా అందించారు. మల్లవరం గ్రామపంచాయతీ పరిధిలోని గంగదేవిపాడు గ్రామానికి చెందిన రిపోర్టర్ రేగళ్ల శ్రీనివాసరావు ఈ కూల్ వాటర్ క్యాన్ ను వితరణగా అందించారు. దీనిని తల్లాడ ఎంపీడీవో సురేష్ బాబు, ఐసిడిఎస్ అధికారుల చేతుల మీదుగా అందించారు. అనంతరం రేగళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నపిల్లలకు చల్లని తాగునీరు అందించేందుకు క్యాన్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భూక్య అంజి, ఇనపనూరి విశ్వేశ్వరరావు, నారపోగు ప్రసాదు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు

**నేలకొండపల్లి, ఆగస్టు 7 మహా:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు చెందిన సామాజిక తనిఖీ నివేదికల పై మండల పరిషత్ కార్యాలయంలో గురువారం తో ప్రజావేదిక ముగిసింది. రెండు రోజుల పాటు సుదీర్ఘంగా జరిగిన సామాజిక తనిఖీ ఫోరమ్ లో వివిధ పంచాయతీలలో జరిగిన వాటికి సంబంధించి రికవరి కి ఆదేశించారు. మండలం లోని 32 గ్రామపంచాయతీలలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన పనుల పై గ్రామాల వారీగా సోషల్ ఆడిట్ నిర్వహించిన పనుల పై సామాజిక తనిఖీ నిర్వహించారు. రెండు రోజుల పాటు ప్రజావేదిక ను నిర్వహించారు. వీటిలో పలు గ్రామాలలో మస్టర్ల నమోదు లో దిద్దుబాటు ఉన్నట్లు గుర్తించారు. మరి కొన్ని పంచాయతీలలో ఉపాధీ నిధులతో నాటిన మొక్కలు ఎండిపోయినట్లు తేలింది. పంట కాలువలు చెత్తచెదారం తో నిండి ఉన్నట్లు నివేదికలో వివరించారు. ఉపాధి పనులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్రీదేవి, అంబుస్మేన్ రమేష్, డీవీవో సక్రియ, ఏవీఓ పవన్, వీరయ్య, ఎస్ఆర్పి చెన్నకేశవ్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, ఏపీవో సునీత, పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందించి చట్ట బద్ధంగా రక్షణ కల్పించాలి

**నాగేశ్వరరావు, ఖమ్మం , ఆగస్టు, 7 (మహా ):** ఖమ్మం రూరల్ మండలం మారెమ్మగుడి వద్ద ఉన్న దుశ్యంత్ రెడ్డి ఫంక్షన్ హాలు నందు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశము నిర్వహించారు. వైద్యో నారాయణ అంటూ గ్రామీణ వైద్యులు పేదలకు సేవలు అందిస్తూ వారి మనలను పొందుతూ వస్తుంటే గ్రామీణ వైద్యులపై టి.జి.యం.సి దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .

## చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి



**ఖమ్మం, మహా:** జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికులు ఉన్న ప్రాంతంలో తాను చిన్న తనం ఉండడం జరిగిందని, మగ్గం వేయాలంటే చాలా ఓపిక ఉండాలని అన్నారు. రాష్ట్రంలో గద్వాల, నారాయణ పేట, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో మంచి నైపుణ్యత కలిగిన చేనేత కార్మికులు ఉన్నారని, సిరిసిల్ల ప్రాంతంలో అగ్గిపెట్టలో పట్టే చీర తయారు చేసే నాణ్యత గల చేనేత కార్మికులు కూడా ఉన్నారని అన్నారు. మన ముందుతరాలకు కూడా చేనేత వృత్తి పట్ల ఆకర్షితులయ్యేలా చూడాలని, మారుతున్న కాలాన్ని బట్టి సాంకేతికతను అంది పుచ్చుకోవాలని అన్నారు.

## తెలంగాణ, ఈశాన్య భారత కలయిక - ఒక సాంకేతిక-సాంస్కృతిక మహోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 07 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువత, విద్యార్థులు, కళాకారులు మరియు డిజైనర్లు తమ ప్రతిభను రాష్ట్ర స్థాయిలో చాటుకునే సువర్ణావకాశంగా, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కార్యాలయం, రాజ్‌భవన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "తెలంగాణ –ఈశాన్య భారత కలయిక: ఒక సాంకేతిక–సాంస్కృతిక మహోత్సవం" సందర్భంగా లోగో డిజైన్, ట్యాగ్‌లైన్ రచన, పోస్టర్ రూపకల్పనలపై ఓపెన్ పోటీకి ప్రజల నుండి సృజనాత్మక ఎంట్రీలు కోరుతున్నారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ మహోత్సవం 2025 నవంబర్ 25%–%27 మరియు డిసెంబర్ 2–4 తేదీలలో హైదరాబాద్‌లో రెండు దశలుగాలి నిర్వహించబడనుందని, "ఈ వేడుక ప్రధాన ఉద్దేశం" –తెలంగాణ మరియు ఈశాన్య భారత రాష్ట్రాల ( నార్త్ ఈస్ట్రన్ స్టేట్స్) మధ్య సాంకేతిక, సాంస్కృతిక పరస్పర మార్పిడికి, వేదిక కల్పించడమని కలెక్టర్ గారు వివరించారు. పోటీకి సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉంటాయని కలెక్టర్ వివరించారు.

మహా పత్రిక
ANN తెలుగు

## మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 07 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని మి -సేవ కేంద్రాలలో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించేందుకు గురువారం అదనపు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వర రావు , తెలంగాణ గ్రీవెన్స్ అండ్ ట్రాన్సాక్షన్ సిస్టమ్ (టి జి టి ఎస్) జిల్లా మేనేజర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రాథమికంగా మి-సేవ కేంద్రాలలో నిర్వహణ, శుభ్రత, సాంకేతిక వసతులు, సిబ్బంది ప్రవర్తన, సేవల వేగం వంటి అంశాలను తనిఖీ చేసారు. కేంద్రానికి వచ్చిన ప్రజలు చేస్తున్న దరఖాస్తులు ు ముఖ్యంగా ఆదాయ ధ్రువపత్రాలు, మౌలిక వృత్తి ధ్రువపత్రాలు, రేషన్ కార్డులు, జనన,మరణ ధ్రువపత్రాలు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు ు వాటి స్థితిని వివరంగా పరిశీలించారు.

## కృష్ణయ్య, శ్రీనివాసరావుకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు..



**తల్లాడ, ఆగస్టు 7 ( మహా):** తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన అడపా కృష్ణయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. వారి దశదిన కర్మ గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి హాజరై వారి ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముఖ్యా మురళి, కేతినేని చలపతి, మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, నాయుడు శ్రీనివాసరావు, తల్లాడ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జి.వి.ఆర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన గౌసుద్దీన్



**కారేపల్లి, మహా :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట తారకరామారావు(కేటీఆర్)ను బీఆర్ఎస్ మైనారిటీ జిల్లానాయకులు కారేపల్లికి చెందిన షేక్ గౌసుద్దీన్ కలిశారు. గురువారం హైదారాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన గౌసుద్దీన్ జిల్లాలో పార్టీ పరిస్థితి, మైనారిటీల సంక్షేమంపై ప్రభుత్వ వివక్షతను వివరించారు. బీఆర్ఎస్ పటిష్టంగా ఉందని కార్యకర్తలను ఉత్సహ పరిచే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. దీనిపై కేటీఆర్ స్పందించి గౌసుద్దీన్ అభినందించారు. ఈసందర్భంగా మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఇంజనీరింగ్ నభ్యసిస్తున్న గౌసుద్దీన్ కుమార్తె షేక్ మదీనా కౌసర్ ను కేటీఆర్ అభినందించి కళాశాలలో మెస్ చార్జీలు చెల్లిస్తానని హామీ ఇచ్చి ల్యాఫ్‌ట్యాఫ్‌ను అందజేశారు. కేటీఆర్ దాతృత్వానికి గౌసుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో మైనార్టీ నాయకులు ఖలీలుల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## యూటీ పనులను పరిశీలించిన ఇరిగేషన్ శాఖ సీఈఎస్ఈ

**కూసుమంచి,మహా:** కూసుమంచి మండలం పాలేరు సాగర్ ఎడమ కాలువ వద్ద రూ .14 కోట్లతో నిర్మిస్తున్న య్యూటీ (అండర్ టన్నెల్) పనులను గురువారం ఇరిగేషన్ శాఖ సీఈ,ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను గుత్తేదారు గోపాలరావు మూడు షిఫ్టో పగలు, రాత్రి తేడా లేకుండా పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేశారని మిగిలిన చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



# జీళ్ళచెరువులో 1000 పైగా మొక్కలను ప్లాంటేషన్



**కూసుమంచి, ఆగస్టు 7, మహా:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు పంచాయతీ గోపాలరావుపేట నుంచి కూసుమంచి వరకు ప్రధాన రహదారి వెంట 1000 పైగా మొక్కలను నాటేందుకు ప్లాన్ చేస్తున్నామని కూసుమంచి ఎంపీడీవో రామచంద్రరావు తెలిపారు. గురువారం జీళ్ళచెరువు గ్రామంలో ప్లాంటేషన్ కోసం మొక్కలను నాటేందుకు ఈజీఎస్ కూలీలు గుంతలను తీస్తుండగా ఎంపీడీవో రామచంద్రరావు, ఈసీ కరుణ, ఏపీఓ అప్పారావు, కార్యదర్శి రాజేష్, టీఏ నరేష్ పరిశీలించారు. కూలీలతోఋ మాట్లాడారు. సిస్టమాటిక్ గా గుంతలు తీయాలని సూచించారు. ప్రతి గుంతకు మొక్కను ఏర్పటు చేయాలని, 1000 మొక్కలను పరిష్కరించాలని కోరారు. అతి త్వరలో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు సహకరించాలని కోరారు.

## మోటార్ సైకిల్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు



**కూసుమంచి, ఆగస్టు 7, మహా:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ ఎన్ఎస్పీ కెనాల బ్రిడ్జిపై గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఉద్యోగం చేసుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పాలేరు జలాశయం ఆవుట్ పాల్ బ్రిడ్జి మీద జరిగింది. కూసుమంచి ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం చెన్నూరుగూడెం గ్రామానికి చెందిన బండ్ల హుస్సేన్(50) ఇరిగేషన్ శాఖలో వర్క్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నాడు. గురువారం రోజంతా ఎన్ఎస్పీ కెనాల్ పై విధులు నిర్వహించిన హుస్సేన్ సాయంత్రం తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలోని పాలేరు జలాశయం అవుట్ ఫాల్ గేట్ల వద్ద వెనుక నుంచి వస్తున్న మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో హుస్సేన్ తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుని కుమారుడు అనిల్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగరాజు కేసు నమోదు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలోని శవపరీక్షా కేంద్రానికి తరలించారు.



## రేగళ్ల పిహెచ్సిలో నులిపురుగుల నివారణ దినోత్సవం

**మహా న్యూస్ కొత్తగూడెం ఆగస్టు 7:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మిదేవిపల్లి మండల పరిధి రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం పై మండల స్థాయి అధికారులసమావేశం వైద్యాధికారి స్వప్న ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఈ క్రింది విషయాల పై వైద్యాధికారి వైద్యులు హరీష్ అవగాహన కల్పించడం జరిగింది ఈనెల 11వ తేదీన ఈ కార్యక్రమం దేశం మొత్తం లో నిర్వహించడం జరుగుతుందనీ అందులో భాగంగా స్కూల్ టీచర్స్ కు , అంగన్వాడీ సూపర్ వైజర్స్ కు ప్రైవేట్ స్కూల్ , కళాశాల ల సిబ్బందికి కొన్ని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు ప్రధానంగా1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బండాజోలు టాబ్లెట్స్ వేయవలెననీ 1 సం నుండి 2 సంవత్సరాల వారికి సగం ( 200 ఎంజీ ) టాబ్లెట్ పిండి చేసి నీళ్లలో కలిపి తాగించాలన్నారు. 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల పిల్లలకు పూర్తి టాబ్లెట్ నలిపి మింగించాలని 6 సం నుండి 19 సంవత్సరాల పిల్లలకు పూర్తి టాబ్లెట్ ( 400 ఎంజీ ) నమిలి మింగమని తెలియజేయాలన్నారు ప్రతి ఒక విద్యార్థికి తరగతి ఉపాధ్యాయులు మాత్రమే టాబ్లెట్ ఆల్బండజోలు 400 ఎంజీ వేయాలన్నారు భోజనం చేసిన తరువాత మాత్రమే ఈ టాబ్లెట్ వేయవలెనని టాబ్లెట్ ను విద్యార్థి నమిలి మింగిన తరువాత మంచి నీళ్లు తాగమని తెలియజేయలన్నారు . ఈనెల 11వ తేదీ నాడు టాబ్లెట్స్ వేసిన మొత్తం పిల్లల వివరాలు సంబంధిత ఆరోగ్య ,ఆశా కార్యకర్త కు తెలియజేయవలెను అని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రేగళ్ల ని సంప్రదించగలరని కోరారు.